# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 219. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.18.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## అంబేద్కర్, గద్దర్..ఇద్దరిదీ ఒకే సిద్ధాంతం

ములుగు :అమృత్ తెలంగాణ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే.. ఆ రాజ్యాంగంలో ఉన్న విధివిధానాలు అమలుపరిచే విధంగా పోరాటం చేసిన వ్యక్తి ప్రజా గాయకుడు గద్దర్ అని.వారిద్దరిదీ ఒకే సిద్ధాంతమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మెన్ వెన్నెల అన్నారు. సిద్ధిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామం లో అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడ్ల సత్తయ్య, సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్, గద్దర్ విగ్రహాల ఏర్పాటు కోసం శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇద్దరు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన అంబేద్కర్ గ్రామ కమిటీ సభ్యులను అభినందించారు. విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాదు వారి ఆశయాలను కూడా కొనసాగించే విధంగా యువత ముందుండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదివి రాజ్యాంగ నిర్మాత కోరుకున్న విధంగా ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.

## 20మంది మావోయిస్టుల అరెస్ట్

ములుగు: అమృత్ తెలంగాణ: ములుగు పోలీసులు 20మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ సమక్షంలో మరో 8మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. వారందరినీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీష్ విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పెరూరు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి 20మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు తెలిపారు. ఐఎన్ఎస్ ఏఎస్, ఎస్ఎల్ఆర్ 303 వంటి ఆయుధాలు, గ్రెనేడ్లు, బుల్లెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ డేటా సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు. మావోయిస్టులు అటవీ ప్రాంతం లో ఐఈడీలు అమర్చి ప్రజలను అడ్డుకునే ప్రయత్నాలు చేయడంపై పోలీసుల నిఘా పెంచి, సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులతో కలిసి కూంబింగ్ చేపట్టామన్నారు.

# ఆడబిడ్డలతోనే ఆర్థిక క్రమశిక్షణ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ”ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో వారికే పెద్దపీట వేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి తీరుతాం. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో వీ హబ్ విమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం అన్ని రంగాల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. ”మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఫలితంగా ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల యూనిఫాంల కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలు చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాళ్లను కేటాయించాం” అని సీఎం అన్నారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామనీ, వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తే మరో వెయ్యి మెగావాట్ల వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమ




తులుగా అందిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డలను ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని గుర్తు చేశారు. రూ.16 లక్షల కోట్లను కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారనీ, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని కొనియా డారు. అదే స్ఫూర్తితో మహిళా సంఘాలు ముందు కెళ్లాలని ఆకాంక్షించారు. చైనా, పాకిస్తాన్లతో యుద్ధం జరిగినపుడు ఇందిరాగాంధీ మహిళా శక్తిని ప్రపంచా నికి చాటారని గుర్తు చేశారు. దేశాన్ని గెలిపించిన మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని అన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం వారిని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# దళితుల ఓట్లే కీలకం..

**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో దళితుల ఓట్లు కీలకంగా మారనున్నాయి. ఎన్నడూలేని విధంగా అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలవైపు రాజకీయ పార్టీలు దౌడుతీస్తున్నాయి. దళితులంటే ఎనలేని ప్రేమను ఒలక బోస్తున్నాయి. మరోవైపు అధికారం దగ్గరికి వచ్చినట్టే వచ్చి చేజారటంతో ఈ సారైనా గద్దెనెక్కాలని ఆర్జేడీ ప్రయత్నాలు చేస్తోంది. కేంద్రంలోని బీజేపీ, బీహార్‌లోని నితీశ్ సర్కార్‌ను టార్గెట్ చేయటంతో రాజకీయం మరింత వేడెక్కుతోంది. అయితే ఎన్డీఏ కూటమిలోని నితీశ్ సర్కార్ మాత్రం మోడీకి తానా..అంటే తందానా అనటం బీహార్ ఓటర్లకు మింగుడు పడటం లేదు.**

దర్భంగా :అమృత్ తెలంగాణ: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారబోతున్నాయి. ఇక్కడ ముస్లింలు, దళితుల ఓట్లే కీలకంగా మారటంతో..రాజకీయ పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. ఇప్పటికే ఎన్డీఏ సంకీర్ణ పార్టీ అయిన జేడీయూ పార్టీ అధినేత, సీఎర నితీశ్ సర్కార్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా స్థానిక ఓటర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నితీశ్‌కు ఉన్న నిరాదరణను పసిగట్టిన బీజేపీ.. పహల్గాం దాడి కన్నా ముందే అగ్రనేతల్ని రంగంలోకి దింపింది. దీన్ని ఓట్లుగా మలుచుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసింది.




రంగంలో దిగిన కాంగ్రెస్

అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ముఖ్యమైన రాష్ట్రం బీహార్ కావటంతో..గెలుపు బాధ్యతను రాహుల్ తన భుజాలపై వేసుకున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. గత ఐదు నెలల్లోనే రాహుల్ గాంధీ బీహార్‌లో నాలుగుసార్లు పర్యటించారు. జాతీయ జనాభా లెక్కలతో పాటు కుల ఆధారిత జనాభా లెక్కలను నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత రాహుల్ సందర్శించారు. తరచుగా ఆయన బీహార్‌లో పర్యటిస్తున్న తీరుతో ఈసారి కాంగ్రెస్ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)తో కలిసి దూకుడుగా ఎన్నికల వ్యూహాన్ని అనుసరించబోతోందని స్పష్టమైన సంకేతాలిస్తున్నాయి.

దళిత సమాజానికి చెందిన సుశీల్ పాసినిని బీహార్ సహ-ఇన్‌చార్జిగా కూడా పార్టీ నియమించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో, మొదటిసారిగా, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ పాసి నాయకుడు జగ్లాల్ చౌదరి 130వ జయంతి జరుపుకుంది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పార్టీ నిర్మాణంలో చేసిన ఉన్నత స్థాయి మార్పులు , రాష్ట్రంలోని దళిత సమాజం కోసం నిర్వహించిన కార్యక్రమాలు కాంగ్రెస్ తన సాంప్రదాయ దళిత ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి ప్రయత్నిస్తున్నట్టు సూచిస్తున్నాయి. బీహార్‌లో దళితుల జనాభా దాదాపు 19 శాతం. ఒకప్పుడు దళితులు కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉండేవారు. కానీ 2005 తర్వాత నితీశ్ కుమార్ పార్టీ అయిన జేడీయూ వైపు మొగ్గు చూపారు. బీహార్ శాసనసభలోని 243 స్థానాలు ఉండగా.. 38 స్థానాలు షెడ్యూల్డ్ కులాలకు , 2 స్థానాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయబడ్డాయి.

బీహార్‌లో కాంగ్రెస్ గ్రాఫ్..

గత మూడు దశాబ్దాలుగా.. బీహార్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ దిగజారింది. ఆ పార్టీ ఓట్ల వాటా తగ్గుతూనే ఉంది. ఇది బీహార్‌లో కాంగ్రెస్ దాదాపు అంతరించిపోయే దశలో ఉన్నదని సూచిస్తుంది.

| సంవత్సరం | ఓట్ల శాతం |
|---|---|
| 1990 | 24.78 |
| 1995 | 16.30 |
| 2000 | 11.06 |
| 2005 | 6.09 |
| 2010 | 8.37 |
| 2015 | 6.7 |
| 2020 | 9.48 |

ఈ గణాంకాలను పరిశీలిస్తే%ా% 2005లో నితీశ్ కుమార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ఓట్ల వాటా నిరంతరం తగ్గుతూ వచ్చింది. ఆ పార్టీ రెండంకెల ఓట్ల శాతాన్ని కూడా చేరుకోలేకపోయింది. అయితే, ఈసారి రాహుల్ గాంధీ దళిత సమాజాన్ని చేరుకోవడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ స్థానాన్ని బలోపేతం చేయడానికి తన సాంప్రదాయ ఓటు బ్యాంకును మళ్ళీ ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా.. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు. అక్కడ ఆయన ‘శిక్ష న్యారు సంవాద్’ ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే, ఈ ప్రదేశంలో ఈ కార్యక్రమానికి స్థానిక యంత్రాంగం అనుమతి నిరాకరించింది. ధిక్కరించి హాస్టల్‌లో సమావేశం నిర్వహించినందుకు రాహుల్‌పై నితీశ్ సర్కార్ కేసులు పెట్టింది. బీహార్‌లోని ముక్కోణపు పోటీని తలపిస్తోంది. ఇటు బీజేపీ, అటు జేడీయూ ,మరోవైపు ఆర్జేడీతో రాహుల్ రాజకీయ చదరంగంలో కనిపిస్తున్నా..మరికొద్ది రోజుల్లో బీహార్ రాజకీయం ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సిందే..

రాహుల్ గాంధీ డిమాండ్లు

కేంద్ర ప్రభుత్వం కుల గణనను ప్రకటించి, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ-ఎస్టీ కమ్యూనిటీ విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసిన తర్వాత దర్భంగాలో జరిగిన శిక్షా న్యారు సంవాద్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మళ్ళీ ఈ అంశాన్ని లేవనెత్తారు. ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ కింద నిధులు ఇవ్వనందుకు నితీశ్ కుమార్ ప్రభుత్వంపై కూడా ఆయన దాడి చేశారు. ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ ఫండ్ అనేది ఒక రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో ఒక స్థిర భాగం. ఇది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కేటాయించబడింది. రాహుల్ గాంధీ డిమాండ్ ప్రకారం బలహీన వర్గాలకు బీహార్‌లో ఈ నిధి అందడం లేదు. దీన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకున్నట్టు తెలుస్తోంది.

దళితులతో రాహుల్ అనుబంధం

ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే, కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఎస్సీ-ఎస్టీ కమ్యూనిటీని చేరుకోవడానికి దూకుడుగా ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా కొన్ని నెలల కిందట అక్కడి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అఖిలేశ్ ప్రసాద్ సింగ్‌ను తొలగించి, దళిత నాయకుడు రాజేశ్ రామ్‌కు ఈ బాధ్యతను అప్పగించింది.

# సర్కారు కాలేజీలు వెలవెల

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ప్రభుత్వరంగంలోని జూనియర్ కాలేజీల్లో ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇదే పరిస్థితి ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉండడం గమనార్హం. 2024-25 విద్యాసంవత్సరంలో మొత్తం 9,97,013 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. వారిలో ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో 6,80,505 (68.25 శాతం) మంది చదివారు. ప్రభుత్వరంగంలోని జూనియర్ కాలేజీల్లో 3,16,508 (31.75 శాతం) మంది మాత్రమే చదివినట్టు గణాంకాలు చెప్తున్నాయి. దీంతో ప్రభుత్వ కాలేజీలు విద్యార్థుల్లేక వెలవెలబోతున్నాయి. అందులోనూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల విద్యాసంస్థలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. కేజీ టు పీజీ ఉచిత విద్యాపథకంలో భాగంగా గురుకులాలను అభివృద్ధి చేసింది. రాష్ట్రంలో 268 ఉన్న గురుకులాల సంఖ్యను 1023కి పెంచింది. అయితే వాటిలో 662 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మౌలిక వసతుల సమస్యతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అందుకే గురుకుల జూనియర్ కాలేజీల్లోనూ మొత్తం సీట్లు నిండడం లేదు. గతంలో గురుకులాల్లో సీట్ల కోసం మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సిఫారసుల లేఖల నుంచి ఇప్పుడు సీట్లు మిగులుతుండడం గమనార్హం.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థుల విముఖత

రాష్ట్రంలో 429 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో కేవలం 1,42,261 (14.27 శాతం) మంది విద్యార్థులు గత విద్యాసంవత్సరంలో చదివారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 5,300 మంది రెగ్యులర్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. ఈ లెక్కన 27 మంది విద్యార్థులకు ఒక లెక్చరర్ ఉన్నారు. ఇటీవలే 1,282 మంది నూతన అధ్యాపకులను నియమించింది. గతంలో సుమారు 3,200 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించింది. గత విద్యాసంవత్సరంలో నాలుగు వేల మంది రెగ్యులర్ అధ్యాపకులు పనిచేశారు. 1,654 మంది అతిథి అధ్యాపకులు కూడా విధులు నిర్వహించారు. అయితే గత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రథమ సంవత్సరంలో 68,100 మంది, ద్వితీయ సంవత్సరంలో 74,161 మంది చదివారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తిని చూపడం లేదు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎంఈసీ గ్రూపులున్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో ఎప్‌సెట్, నీట్, జేఈఈ వంటి కోచింగ్‌లను ఇవ్వడం లేదు. విద్యార్థులకు కేవలం ఇంటర్ పాఠాలు మాత్రమే చెప్తారు.

అయితే తల్లిదండ్రులు ఇంటర్ మాత్రమే కాకుండా నీట్, జేఈఈ, ఎప్‌సెట్ కోచింగ్ ఉన్న కాలేజీల్లో చేర్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంకోవైపు మధ్యాహ్న భోజన పథకం పదో తరగతి వరకే అమలవుతున్నది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అధ్యాపక, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ఇది కూడా ఒక కారణంగా ఉందని విద్యావేత్తలు చెప్తున్నారు. అయితే పట్టణాలు, నగరాల్లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. ఉదాహరణకు మారెడ్‌పల్లి జూనియర్ కాలేజీల్లో మొత్తం సీట్లు భర్తీ అవుతున్నాయి. మండలాల్లో ప్రాంతాల్లోని జూనియర్ కాలేజీల్లో ఎక్కువ మంది చేరడానికి ఆసక్తి చూపడం లేదు.

కేజీబీవీ, మోడల్ స్కూళ్లదీ అదే పరిస్థితి

రాష్ట్రంలోని 495 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) ఉన్నాయి. వాటిలో 283 కేజీబీవీల్లో ఇంటర్ వరకు, మిగిలిన 250 కేజీబీవీల్లో పదో తరగతి వరకు విద్యార్థినిలు చదువుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం (2025-26)లో మరో 120 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. దీంతో 403 కేజీబీవీల్లో ఇంటర్ వరకు విద్యనందిస్తాయి. 283 కేజీబీవీల్లో 26,690 మంది విద్యార్థులు గత విద్యాసంవత్సరంలో చదివారు. ఒక్కో కేజీబీవీలో సుమారు ప్రథమ సంవత్సరంలో 320 సీట్లుంటాయి. కానీ ఒక్కో కేజీబీవీలో 94 మంది విద్యార్థినిలు చదువుతుండడం గమనార్హం. రాష్ట్రంలో 194 మోడల్ స్కూళున్నాయి. వాటిలో ఇంటర్ వరకు విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులున్నాయి. గత విద్యాసంవత్సరంలో వాటిలో 36,805 చదివారు. ఒక్కో మోడల్ స్కూల్‌లో 320 సీట్లుంటాయి. ఈ లెక్కన 194 మోడల్ స్కూళ్లలో 62,080 సీట్లు అందుబాటులో ఉంటాయి. గత విద్యాసంవత్సరంలో 25,275 సీట్లు మిగిలాయి.

# పీవోకే అంశం లేకుంటే చర్చలు అనవసరం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశంపై తప్పితే పాకిస్తాన్‌తో చర్చలు అనవసరమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో సైన్యానికి మద్దతుగా సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఫోరం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన తిరంగా యాత్రను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అందులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, శాసనమండలి బీజేపీపక్ష నేత ఏవీఎన్.రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి అభయపాటిల్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్‌రావు, డి.అర్వింద్, గోడెం నగేశ్, ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యేలు రామారావు పాటిల్, ధన్‌పాల్ సూర్యనారాణ, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, ఎల్.దీపక్‌రెడ్డి, గౌతంరావు, డీఆర్డీఓ మాజీ చైర్మెన్ సతీశ్‌రెడ్డి, సీఆర్పీఎఫ్ మాజీ డీజీ కృష్ణారెడ్డి, జమ్మూకాశ్మీర్ మాజీ డీజీలు రాజేంద్రకుమార్, గోపాల్‌రెడ్డి, సమ్మక్కసారలమ్మ వర్సిటీ వీసీ వైఎల్.శ్రీనివాస్, ప్రముఖ సినీగాయకులు వందేమాతం శ్రీనివాస్, సినీ నటులు జయప్రద, మంచులక్ష్మి, బెల్లంకొండ సాయిశ్రీనివాస్, గాయని మంగ్లీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేశారు. భారత్ శాంతి కోరుకునే దేశమని నొక్కిచెప్పారు. ఎప్పుడూ దేశంపై దాడి చేయలేదని స్పష్టంచేశారు. పాకిస్తాన్‌తో స్నేహంగా ఉండేందుకు ప్రయత్నం చేశామనీ, ఆ దేశపాలకులు మాత్రం ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు



మాట్లాడుతూ.. ఇప్పటికీ హైదరాబాద్‌లో ఉగ్రవాదులు స్లీపర్ సెల్స్‌గా ఉన్నారని చెప్పారు. నగరంలో ఒక్క ఉగ్రవాది కూడా లేకుండా తరమివేయాలని కోరారు. రాజ్యసభ సభ్యులు అర్ కష్ణయ్య మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని కొనియాడారు. డీకే అరుణ మాట్లాడుతూ.. భారత్ వైపు చూస్తే పాకిస్తాన్ దేశం మిగలదనేలా ప్రధాని మోడీ సంకేతాలిచ్చారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గందరగోళపరిచే కుట్ర జరిగిందనీ, భారత్ కు తన కాళ్లపై తాను నిలబడే శక్తి ఉందని వివరించారు. వీర జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పించారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉగ్రవాద సంస్థ భారత్ వైపు కన్నెత్తి చూసేందుకు భయపడేలా మోడీ బదులిచ్చారన్నారు.

# వర్షాకాలం ముందస్తు ప్రణాళికలు

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: రాబోయే వర్షాకాలం నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి, బీసీ, రవాణ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ పక్రియను వేగవంతం చేయాలన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఎస్ఆర్‌డిపిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. శిల్ప లే ఔట్ రెండో దశ పనులు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ప్రాజెక్టు సీఈ భాస్కర్ రెడ్డి మంత్రికి వివరించారు. పూడిక తీత పనులు వెంటనే చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, మొబైల్ స్టాటిక్ బృందాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.



జవహర్‌నగర్ డంప్ యార్డ్‌పై భారం పడుతుండటంతో ప్రత్యామ్నాయ డంప్ యార్డు ఏర్పాటుకు స్థలాలు అవసరమని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ మంత్రికి వివరించారు. డంప్ యార్డు కోసం స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని తన దృష్టికి తెస్తే.. ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని మంత్రి చెప్పారు. చెత్త కనపడినా, వీధి లైట్లు వెలగకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సుందరీకరణ పనులు పూర్తి చేయాలని, స్లమ్ ఏరియాల్లో కూడా అవసరమైన ప్రదేశాల్లో చేపట్టాలని సూచించారు. సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వీటి కోసం ప్రభుత్వం తరపున జీహెచ్ఎంసీకి అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

## నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు. అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు అంతకుముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం

### కడెం ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభాకర్, సర్వరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్



హాజరైన ఉపాధ్యాయులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

మద్నూర్ :అమృత్ తెలంగాణ: జుక్కల్ నియోజకవర్గంలో పూరి గుడిసె లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని దీనికి ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు ముందుండి ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు కావడానికి కృషి చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. మద్నూర్ మండలంలోని రాచూరు గ్రామానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు బిటి రోడ్డు లేని గ్రామంగా ఆ గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే మూడు కోట్ల నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం కోసం శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నా తపన వెనుకబడ్డ జుక్కల్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పూరి గుడిసె లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. జుక్కల్ నియోజకవర్గం పూరీ గుడిసె లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ఇన్ని అన్ని అనకుండా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు కావడానికి నాయకులు కార్యకర్తలదే బాధ్యతని ఎమ్మెల్యే నాయకులకు కార్యకర్తలకు సూచించారు.




## ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పరీక్షలకు మొత్తం 4,927 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరిలో ఫస్ట్ ఇయర్‌కు 3,346, సెకండ్ ఇయర్‌కు 1,581 మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో విజిలెన్స్ టీములను నియమించి, చీటింగ్‌కి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అవరోధాలు తలెత్తకుండా పోలీసు శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరేలా రవాణా శాఖ సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, సంక్షేమ, పోలీసు, రవాణా శాఖ అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు



అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బాధ్యతలు స్వీకరించిన గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు మధు కృష్ణను కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శిలాబాయి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ మేరకు ఎస్సై ను శాలువాతో తస్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మస్కేమాధవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకత్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ససానే మాధవ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాథోడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు మధు కృష్ణను కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శిలాబాయి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ మేరకు ఎస్సై ను శాలువాతో తస్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మస్కేమాధవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకత్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ససానే మాధవ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాథోడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం గ్రామ పెద్దలు దేవిదాస్ పటేల్



మద్నూర్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని దన్నూరు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు దేవిదాస్ పటేల్ అన్నారు ఆ గ్రామంలో శనివారం నాడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మార్కౌట్ వేయించి భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ తో పాటు ఆ గ్రామస్తులు మనోహర్ ప్రకాష్ రాజకుమార్ పాండురంగ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 96మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చింత రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ప్రొసీడింగ్స్ అందించినట్లు వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను త్వరలోనే చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నూకల బుచ్చి మల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, సల్లూరి జ్యోతి, లోలం లలిత, పంచాయతీ కార్యదర్శి గంగా జమున, సల్లూరి గణేష్ గౌడ్, అజ్మత్ హుస్సేన్, పూజారి శేఖర్, నాగరాజు, ఆల్గోట్ రంజిత్, వేములవాడ జగదీష్, కంపదండి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ శనివారం అదిలాబాద్ పెన్ గంగ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

# ఇకనుండి పోలీసులకు నక్షత్ర హాస్పిటల్ లో ఆరోగ్య భద్రత సేవలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర హాస్పిటల్ యజమాని డాక్టర్ సందీప్ ఐత్వార్ కు అందజేసి సేవల ప్రారంభం.**
**జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో జిల్లాలో మొట్టమొదటి నక్షత్ర హాస్పిటల్ ఆరోగ్య భద్రత కింద పోలీసులకు సేవలందించనుంది.**
**ఇన్ పేషంట్ విభాగం నందు ఉచిత వైద్య సేవలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు పొందవచ్చును.**
**న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు**
**హాస్పిటల్ ను పరిశీలించి వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఆదిలాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ నందు పలు విభాగాలలో ఇన్ పేషెంట్ అయిన వారికి ఉచిత వైద్య సేవలను ఈరోజు నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను మరియు అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాంటివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించాలని సూచించారు. ఆరోగ్య భద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తు, పరిశోధనలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి.

**కోర్టుల నందు శిక్షణ శాతం పెంచే విధంగా దర్యాప్తును చేయాలి.**
**పీపీ ద్వారా పోలీస్ స్టేషన్ రైటర్లకు, సర్కిల్ ఆఫీస్ రైటర్లకు కోర్టు డ్యూటీ అధికారులకు ప్రత్యేక శిక్షణ**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : న్యాయస్థానం నందు శిక్షల శాతం పెంచే విధంగా దర్యాప్తు మరియు పరిశోధన నిర్వహించే అధికారులకు మరియు రైటర్లకు పిపి ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణలో స్టేషన్ రైటర్లు సీఐ ఆఫీస్ రైటర్లు సిసిటిఎన్ఎస్ అధికారులు కోర్టు డ్యూటీ అధికారులు సమావేశంలో మరియు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోలు సిఐలు పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని సిబ్బందితో మాట్లాడుతూ కేసుల దర్యాప్తు పరిశోధనలు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. సరైన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసినప్పుడు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. అదేవిధంగా సి సి టి ఎన్ ఎస్ రైటర్లు ఎప్పటికప్పుడు కేసు వివరాలను ఆన్లైన్లో నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులు చార్జిషీటు పొందిన సందర్భంలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సరైన విదంగా ఉన్నాయని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రతివారం కోర్టు డ్యూటీ అధికారులు మరియు రైటర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని చేసేటువంటి చిన్న చిన్న తప్పులను సరిచేసుకుంటూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శిక్షణను అందించిన పి పి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ న్యాయస్థానాల నందు ఎలాంటి తప్పులు చేయడం వల్ల శిక్షలు పడకుండా నేరస్తులు తప్పించుకుంటారు అనే విషయాన్ని క్షుణ్ణంగా ప్రతి ఒక్కరికి వివరించారు. వివరించిన అంశాలలో పరిశోధన మరియు సాక్షుల ప్రవర్తన, వాంగ్మూలము, సాక్షులు తప్పుడు వాంగ్మూలాని సమర్పించిన లేదా నేరస్థుల వైపు వాంగ్మూలన తెలియజేసిన సందర్భాలలో సరైన నేరస్థులకు శిక్షలు పడే అవకాశం తక్కువగా ఉంటాయని తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ లో పొందుపరచవలసిన అంశాలు క్షుణ్ణంగా ఏ ఒక్క కాలిని విడిచిపెట్టకుండా పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు. బాధితునికి న్యాయం చేకూర్చినప్పుడు సరైన న్యాయం లభించినప్పుడు చట్టంపై గౌరవం లభిస్తుందని తెలిపారు. నేరాలను తగ్గుముఖం చేయడంతో పాటు బాధింపబడిన నష్టపోయిన బాధితులకు సరైన సమయంలో న్యాయం చేయడం చాలా ముఖ్యమైన అంశమని సూచించారు. ఎఫ్ ఐ ఆర్ మరియు పార్ట్ టు స్టేట్మెంట్ కోర్టులో పొందుపరచవలసిన ప్రతి ఒక్క అంశంపై క్షుణ్ణంగా వివరించి శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి ఎస్సై మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి.

**అప్రమత్తతో సైబర్ నేరాల బారిన పడకుండా అడ్డుకోగలం.**
**ఈవారం జిల్లా వ్యాప్తంగా 15 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**
**ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్స్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన పద్ధతులను వినియోగిస్తున్న సైబర్ క్రైమ్ నేరగాళ్ల**
**మోసపోయామని తెలిసిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సంప్రదించాలి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రజలందరికీ అవగాహన అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని తెలియజేశారు. ప్రస్తుతం వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ వారం రోజులకు గాను 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు అందులో ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని ఉదాహరణను తెలియజేశారు.

ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు కేసుల వివరాలు.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కి వాట్సఅప్ ద్వారా బిజినెస్ చేస్తూ, ఇన్వెస్ట్మెంట్ చేస్తూ డబ్బులు ఆర్జించవచ్చు అని తెలిపి టెలిగ్రామ్ ద్వారా బాధితునికి ఒక లింకును పంపగా అతను హోటల్స్ కు రేటింగ్స్ ఇవ్వాలి అని తెలియజేశారని, దానికి నమ్మి దాదాపు 40 వేల రూపాయలు బాధితుడు యూపీఐ ద్వారా చెల్లించడం జరిగిందని తెలిపారు.

బేల మండలంలోని ఒక వ్యక్తికి, జనంలో ప్రజాదారణ పొందిన ఒక ప్రైవేటు వ్యక్తి పేరు పై నుండి మీకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి బాధితుని వద్ద నుండి అకౌంట్ కు సంబంధించిన వివరాలను తీసుకొని బాధితుని వద్ద నుండి 21 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగింది.

అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ పరిధిలో సామాజిక మాధ్యమంలోని ఇంస్టాగ్రామ్ లో ఒక ఫేక్ అకౌంట్ ని క్రియేట్ చేసి ఆ వ్యక్తి పేరు పై కుటుంబ సభ్యులకు మరియు మిత్రులకు శ్రేయోభిలాషులకు వీడియో కాల్స్ మరియు మెసేజ్ లు చేస్తూ వేధించడం జరుగుతుందని ఫిర్యాదుతో ఇంస్టాగ్రామ్ కు జిల్లా పోలీసుల తరపున ఫేక్ అకౌంట్ ను తీసివేయాలని నివేదికను సమర్పించడం జరిగింది.


జైనథ్ మండలంలోని ఒక వ్యక్తికి ముద్ర ఫైనాన్స్ ద్వారా లోన్ వచ్చిందంటూ వీడియో కాల్ ద్వారా ఫోన్ చేసి బాధితుడు కొంత డబ్బులను ముందుగా కట్టాలని తెలియజేస్తూ అతని వద్ద నుండి దాదాపు 22150/-రూపాయలను అతని వద్ద నుండి తస్కరించడం జరిగిందని తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



తంగళ్ళపల్లి:అమృత్ తెలంగాణ: రైతులు ఎవరు అధైర్య పడకండి తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ అన్నారు. తంగళ్ళపల్లి మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని రాళ్లపేట, అంకుసాపూర్, రామనపల్లె, అంకిరెడ్డి పల్లె, పలు గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సప్త శ్రీనివాస్ రెడ్డి, లింగాల భూపతి, శనివారం కల్లాల వద్ద పరిశీలించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న వడ్లు అకాల వర్షానికి తడిచాయని, రైతులెవరు ఇబ్బంది పడవద్దని రైతులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందన్నారు.

# బోరిగాంలో కేసుల భయం..



ముధోల్ అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో గ్రామంలో ప్రస్తుతం అరెస్టు భయం నెలకొనడంతో కొంతమంది ఇల్లు విడిచి వేరే గ్రామాల్లో బంధువుల ఇంటికి వెళున్నారు. గత ఐదురోజుల క్రితం గ్రామంలో బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఇరు గ్రూపులు రాళ్లదాడికి పాల్పడడంతో ఉద్రిక్తత దారితీసింది. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే ముధోల్ పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై వేర్వేరు కేసులు నమోదు అయ్యాయి .ఇప్పటికే ఐదుగురు ముఖ్య వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. సంఘటన జరిగిన రోజు తీసిన వీడియో ఆధారంగా పోలిసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు. సంఘటన జరిగిన రోజు ఎస్పి చాకచక్యంగా వ్యవహరించి భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి గొడవను సద్దుమణిగించారు. ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సంజువ్ లు ఈ కేసుల పై విచారణ ప్రారంభించారు. ఈ గొడవలకు కారణమైన వారిని , అనుమానితులను అదుపులోకి తీసుకొని వీడియో ఆధారంగా విచారిస్తున్నారు. ప్రమేయం లేని వారిని వదిలి పెడుతున్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని వీడియో ఆధారంగా గుర్తించి నిందితులను అరెస్టు చేసి ,నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో గ్రామంలో అరెస్ట్ ల భయం నెలకొనడంతో చాలామంది గ్రామం నుండి ఇతర గ్రామాలకు, తమ బంధువుల ఇంట్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఎక్కడ చూసిన పలు ఇండ్లు తాళాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రధాన రోడ్లపై కూడా జనసంచారం శనివారం నామమాత్రంగా కనిపించింది. గొడవల్లో ప్రమేయం ఉన్న వారిని మాత్రమే అరెస్ట్ చేస్తామని పోలీసులు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామంలో మాత్రం కేసుల భయంతో పలువురు ఇండ్లు విడిచిపోతున్నరు. ఈ ఘటన చాలా సున్నితమైనది కావడంతో జిల్లా ఎస్పీ శాంతిభద్రతలను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో గత ఐదు రోజులుగా పోలీస్ పికెటింగ్ లు , ప్రత్యేక బందోబస్తు, పెట్రోలింగ్ సైతం పోలిసులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలను ఉల్లంఘించిన వారు ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# మలబార్ లో నెక్లెస్ మేళా



నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో నెక్లెస్ మేళా శనివారం షోరూం హెడ్ అక్షయ్, మేనేజర్, ప్రశాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళల ద్వారా నెక్లెస్ మేళాలో ప్రదర్శించే నగలను సందర్శనకు ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ లో నెక్లెస్ మేళా ఈ నెల 16 నుంచి 25 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడిపై జీరో శాతం తగ్గింపు, పరిమితకాలపు ఆభరణాల ప్రదర్శనలు అద్భుతమైన బంగారు రత్నాలు, వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాలు లభిస్తాయన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు 11 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. కచ్చితమైన తయారి ధర, రాళ్ళ బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ళ విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారు మార్పిడిపై శూన్య తగ్గింపు ఉంటుందన్నారు. వంద శాతం బిబిఎస్ హాల్ మార్క్ తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ, జీఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుంచి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు.

# తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది




ఆర్మూర్:అమృత్ తెలంగాణ: జన్మనిచ్చిన తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కరరావు అన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామ పొద్దుటూరి సదానంద రెడ్డి వృద్ధాశ్రమాన్ని శనివారం సందర్శించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు చిన్న పిల్లల వంటి మనస్తత్వం ఉంటుందని ,వారిని గౌరవించాలని చట్టంలో వారికి పొందపరచిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియేషన్ సెంటర్ ప్రతినిధులు బాబా గౌడ్, గుజరాతి నివేదన్, అశోక్, సుదర్శన్ గౌడ్ ,మేనేజర్ రాజన్న, న్యాయ సేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫలరాజు.ధర లేక దిగాలు

అమృత్ తెలంగాణ: మామిడి రైతులకు ఈ ఏడాది కన్నీళ్లే మిగులుతున్నాయి. కష్టనష్టాలకు ఓర్చుకుని ఏళ్ల తరబడి మామిడి తోటలను సాగు చేస్తున్నా.. పంట దిగుబడి రావడం లేదు. వాతావరణంలో మార్పులు మామిడిపై తీవ్రంగా ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలిపోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలిపోయాయి. వేసవి వచ్చిందంటే పండ్లలో రారాజుగా పిలవబడే మామిడిని రుచి చూడని వారు ఉండరు. అలాంటిది ప్రస్తుత మామిడి కాయలు పెద్దగా కనిపించడం లేదు. అరకొర మామిడికాయలు మార్కెట్లో దర్శనమిస్తే వాటి ధరలు కూడా లేవు. ఈసారి మామిడి దిగుబడి బాగా తగ్గడంతోనే ధరలు పెరిగిపోయాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.ప్రజాశక్తి–రాయచోటి జిల్లా వ్యాప్తంగా మామిడి తోటల సాగు ఎక్కువగా ఉంది. ఎంతో ఆశగా మామిడి పండు సాగు చేస్తున్న రైతన్నకు సరైన గిట్టు బాటు ధరలు లేక ఐదేళ్లుగా మామిడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. మామిడి రైతులకు గతేడాది కంటే ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలిపోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలిపోయాయి. ఇక్కడ నుండి ముంబయి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు మామిడి కాయలను ఎగుమతి చేస్తారు. గతంలో మామిడి పూతను చూసి వ్యాపారస్తులు మామిడి పంటను కొనేవారు ప్రస్తుతం మామిడి కాయలను చూసి వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా వ్యాపారస్తులు ఉత్సాహం చూపడం లేదు. అనుకున్నంత ఏడాది అనుకున్నంత మామిడిపంట రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 89,667.5 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. రాయచోటి మండలం మాధవరం, గొర్ల ముదివేడు, సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామా పురం, వీరబల్లి, సుండుపల్లి మండలాల్లో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. మొదట్లో ఎక్కువ మొత్తంలో చెట్లకు పూత వచ్చింది. ఈసారి వాతావరణ మార్పులు, నాసిరకమైన మందులు పిచికారి చేయడంతో కూడా పూత నిలబడక రాలిపోయింది. వేల రూపాయలు వెచ్చించి మామిడి తోటలకు మందులు పిచికారి చేసిన దిగుబడి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా దాదాపు రూ.200 కోట్ల కు పైగా విలువైన దిగుబడిలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ఈసారి అధిక వర్షాలు, గాలులతో వాతావరణం మార్పులతో దిగుబడి తగ్గిపోయింది. రైతులు ఆందోళన చెందుతున్నారు.మార్కెట్లో కానరాన్ని మామిడి పండ్లు.. మామిడి ధరలు ఎండలతో సమానంగా మండి పోతున్నాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా కూడా మామిడి పండ్లు కని పించడం లేదు. ఒకవేళ కనిపించినా చాలా తక్కువ మోతాదులో మామిడి కాయలు ఉంటున్నాయి. మార్చి చివరి వారం నుంచి మే వరకు మార్కెట్‌లో అధిక మొత్తంలో మామిడి పండ్లు కనిపిస్తాయి. ఈసారి మామిడి దిగుబడి తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాపా రులు చెబుతున్నారు. పూత రాకపోవడంతో వచ్చినా కూత కూడా రాలిపోవడంతో మామిడి దిగుబడిపై ప్రభావం పడింది.గతం లో శీతా కాలంలో మామిడి చెట్లకు దట్టంగా పూత వచ్చిన ఆ తర్వాత వాతావర ణంలో మార్పులు కారణంగా నిలబడక పోవడం, నాసిరకమైన మందులు ప్రభావంతో పూత నిలబడలేదని రైతులు వాపోతున్నారు. దీనికారణంగానే మార్కెట్లో ఎక్కడ మామిడి పండ్లు కనిపించడం లేదు. అరకొరా కొన్ని మామిడి పండ్లు కనిపించినా టన్ను



రూ.20 వేల నుంచి రూ.25 వేలు, బెనిషా టన్ను రూ.30 వేల నుంచి రూ.35 వేలు, ఖాదర్ టన్ను రూ.40 వేల 45 వేలు, మల్లికా టన్ను రూ.40 నుంచి రూ.45 వేలు వరకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. వెలవెల పోతున్న మామిడి మండీలు జిల్లాలో మామిడి కాయలను విక్రయించేందుకు పలు మండీలు ఉన్నాయి. రైతులు, వ్యాపారస్తులు మామిడి కాయలను ఈ మండీలకు చేరవేసి అమ్ముకుంటుంటారు. మామిడి దిగుబడి తగ్గడంతో మండీలకు మామిడి కాయలు రాకపోవడంతో మామిడి మండీలు వెలవెల పోతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో కొంతమంది వ్యాపారులు మామిడి షెడ్లను ఏర్పాటు చేశారు. ఆయా మండలాలలోని రైతులు ఆ మామిడి షెడ్లకు మామిడి కాయలను తరలించి విక్రయిస్తుంటారు. ఆ షెడ్లకు కూడా మామిడి కాయలు రాక పోవడంతో అవి కూడా వెలవెల పోతున్నాయి. వీరబల్లి బేనీషాకు భలే గిరాకీ ప్రతి ఒక్కరికి వీరబల్లి బేనీషా అంటే ఎంతో ఇష్టం. ఈ బేనీషా చాలా రుచిగా ఉంటుంది. ఈ బేనీషాను కొనుగోలు చేయడానికి ఢిల్లీ, ముంబై, కలకత్తా ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు వచ్చి కొనుగోలు చేసి తీసుకొని వెళుతుంటారు. ఈ వీరబల్లి బేనీషాను మన రాష్ట్రమే కాదు విదేశాలు కూడా ఎగుమతి చేస్తుంటారు. బేనీషాకు అంత పేరు వచ్చిందని చెప్పవచ్చును. వీరబల్లి మండలంలో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. అందుకోసమే మామిడి ప్రియులు ఈ బేనీషాను ఇష్టపడతారు.అధిక ఖర్చులు వస్తున్నాయి మామిడి పంట సాగు చేయాలంటే రైతులకు అధికష్టాలు వస్తున్నాయి. మామిడి పంటలు తోటలో దున్నకం, పాదులు తీయడం, కంచె, చెట్లకు ఎరువులు, మందులు, నీరు కట్టడం వంటివి చాలా అవసరం. ఇంత కష్టపడినప్పటికీ నాలుగేళ్లుగా మామిడి పంట సరిగ్గా రావడం లేదు పెట్టుబడి ఎక్కువ అవుతుంది ఆదాయం తగ్గు తున్నది. ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలి.– రెడ్డయ్య, రైతు, వండాడి, చిన్నమండెం.ఇబ్బందిగా ఉంది ఐదేళ్లుగా మామిడి పంట సరైన దిగుబడి లేక ఇబ్బందిగా ఉంది. వరి, వేరుశనగ, కంది వంటి పంటలు కూడా వర్షాలు లేక పంటలు చేతికి రావడం లేదు. కనీసం మామిడి పంటైనా చేతికొస్తాదనుకుంటే పంట లేదు, రేట్లు కూడా లేవు పెట్టిన పెట్టకూడదు కూడా రావడం లేదు. సుబ్బారెడ్డి, రైతు, యండపల్లి, రాయచోటి.ప్రభుత్వం ఆదుకోవాలి జిల్లాలో మామిడిపండు సాగు చేసిన ప్రతి రైతుకు రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. రైతులకు కూలీలు ఖర్చులు అధికమవుతున్నాయి. మామిడి పంట కూడా తక్కువగా వస్తున్నది.

# ధర్మారం కోతి దేవుడి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నా గురడికాపులు

ఆర్మూర్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలోని కోటార్ మూర్, పెర్కిట్ ఏరియాలకు చెందిన గురుడికాపు కులస్తులు శనివారం నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చందా మండలం ధర్మారం గ్రామంలోని కోతి దేవుడి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం పంటల సాగుకు ముందు మా ఏరియా కు చెందిన పలువురు రైతులందరం ఈ కోతి దేవుడి ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం అనాదికాలం నుంచి వస్తుందని రైతులు చెప్పారు. ఆలయ పరిసరాల్లో సిరా నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో తయారుచేసి ఆలయంలోని హనుమాన్ ప్రతిరూపమైన దేవుడికి వేద పండితుడి సమక్షంలో నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మురడి కాపు కులస్తులందరూ వంటలు చేసుకుని వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలోనే ఆరగించారు. ప్రతి సంవత్సరం ఆర్మూర్ ఏరియాలోని పలు దేవత మూర్తుల మొక్కులు తీర్చుకున్న తరహాలోనే నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చందా ధర్మారం గ్రామంలో గల కోతి



దేవుడి ఆలయంలో సైతం ముక్కులు తీర్చుకొని పంటల సాగును ప్రారంభిస్తామని రైతులు చెప్పారు. రైతులమంతా సాగు చేసే పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని దేవుడికి మొక్కుకున్నట్లు రైతులు చెప్పారు. కోతి దేవుడి ఆలయానికి మొక్కులు చెల్లించేందుకు వెళ్లిన రైతుల్లో అల్లూరి పెద్ద భూమన్న– యమునా, చిన్నవ్వ దంపతులు, యాళ్ల గంగారెడ్డి–పద్మ దంపతులు, ఇట్టెడి మోహన్ రెడ్డి–పద్మ దంపతులు, అల్లూరి మహిపాల్ – లావణ్య దంపతులు, ఇట్టెడి సాయి రెడ్డి – కావ్య దంపతులు, ఇట్టెడి సుమన్ రెడ్డి – మమత రెడ్డి దంపతులు, గోపిడి సుజిత్ రెడ్డి– వసంత రెడ్డి దంపతులు, తదితరులు, కుటుంబాల పెద్దలు నర్సు బాయి, రాజు భాయి, సాయమ్మ వారి కుటుంబాల సభ్యులు ఉన్నారు.

# వరి కొనుగోలు పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన టీపీసీసీ

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ కలెక్టరేట్ లో వరి కొనుగోలు పై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డిఎం సివిల్ సప్లై అధికారులు, జిల్లా సిపి సాయి చైతన్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్,వివిధ రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో వరి కొనుగోలులో జరుగుతున్న జాప్యం, లారీల కొరత, హమాలీల కొరత,రైస్ మిల్లు వద్ద ధాన్యం కలిచేయడం వంటి పలు అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ రెండు గంటలు సుదీర్ఘ చర్చ జరిపారు. వెంటనే ఈ




సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం,రైతుల ఇబ్బందులను తెలుసున్న మహేష్ కుమార్ గౌడ్ వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతోంది



నాని గ్యాంగ్ లీడర్ సినిమా తో పాటు శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. రెండు సినిమాల్లో కూడా చాలా పద్దతైన పక్కింటి అమ్మాయి పాత్రలో కనిపించి మెప్పించిన ఈ అమ్మడు తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. శివ కార్తికేయన్ తో డాక్టర్ మరియు డాన్ సినిమాల్లో నటించి సక్సెస్ లు దక్కించుకుంది. సినిమాల ఎంపిక విషయంలో ఈ అమ్మడు ఆచితూచి వ్యవహరిస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ఈమె స్కిన్ షో విషయంలో కూడా పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు ఇప్పటి వరకు లేదు. కాని తాజా పరిణామాలు చూస్తుంటే ఈ గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతున్నట్లుగా అనిపిస్తుంది. ఆమద్య నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. హీరోయిన్ గా ఈ అమ్మడు గ్లామర్ పాత్రలు చేసేందుకు సిద్ధం అన్నట్టుగా ఆ ఫోటోలతో చెప్పకనే చెప్పింది. హీరోయిన్ గా ఇక ముందు చేయబోతున్న సినిమాల్లో ఒక మోస్తరు వరుకు అందాల ఆరబోత కు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా మరోసారి ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో తేల్చి చెప్పింది. ప్రియాంక తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో షర్ట్ బటన్స్ పూర్తిగా తీసేసి నడుము అందాన్ని చూపిస్తూ మతులు పోగొడుతోంది. సాదారణంగా ముద్దుగుమ్మలు స్కిన్ షో చేయకుండా అప్పుడప్పుడు ఇలా నడుము కనిపించి కనిపించకుండా ఎక్స్ పోజ్ చేసినా కూడా హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడ ప్రియాంక మోహన్ విషయంలో అదే జరుగుతుంది. ఈమె చిన్న ఎక్స్ పోజింగ్ కే అందాల డోస్ పెంచుతున్న ప్రియాంక అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కొందరు మాత్రం ప్రియాంక హాట్ గా కంటే కూడా క్యూట్ గానే ఎక్కువ అందంగా ఉంటుంది. అందుకే ముందు ముందు ఈ అమ్మడు హాట్ అందాలను షేర్ చేయవద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈ అమ్మడి ముందు ముందు అడుగులు ఎలా ఉంటాయో చూడాలి.

# కృతికి ఆరంభమే పాన్ ఇండియా ఆఫర్



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అసాధారణ స్టార్ డమ్ ని అందుకున్న తారలు కొందరున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన ఈ కేటగిరీకి చెందుతుంది. ఆ తర్వాత మరో పేరు తెలుగు సినీసర్కిల్స్ లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్! అంటూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ బ్యూటీ ఉప్పెన తర్వాత వరుసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకాలు చేసింది. ఇందులో వారియర్ లాంటి పాన్ ఇండియా సినిమా తనకే దక్కడం లక్కీ అని చెప్పాలి. ఇటీవల విడుదలైన ట్రైలర్ లో కృతి లుక్ ఎంతో క్యూట్ గా ఆకట్టుకుంది. నిజానికి కొందరికి టైమ్ అలా కలిసొచ్చేస్తుంది. కెరీర్ ఆరంభమే లింగుస్వామి లాంటి ప్రతిభావంతుడి నిర్దేశనంలో కృతి పాన్ ఇండియా నాయికగా పరిచయమైపోతోంది. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని సరసన కృతి శెట్టి కనిపించనుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. యుఏ సర్టిఫికేట్ ను పొందినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా 155 నిమిషాల నిడివితో ఉంటుందని.. ఇది మంచి రన్ టైమ్ అని కూడా చిత్రబృందం ధృవీకరించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మించిన ఈ ద్విభాషా చిత్రంలో ఆది పినిశెట్టి– అక్షర గౌడ– నదియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సౌండ్ ట్రాక్ లు అందించారు.

## ఆ మూడు రోజులు మధురమైనవి అంటున్న మిల్కీ బ్యూటీ!

పాల నురగ చాయతో మెరిసిపోయే మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా రంగంలోకి ప్రవేశించి దాదాపు 15 ఏళ్ళు దాటిపోయింది. మంచు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ హీరోగా శ్రీ చిత్రంలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ ఆ తర్వాత టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో నటించింది. ఇక మెగా హీరోలందరితో నటించిన రికార్డు తమన్నా పేరు మీదే ఉంది. మెగాస్టార్ చిరంజీవి (సైరా) పవన్ కల్యాణ్ (కెమెరామెన్ గంగతో రాంబాబు) వరుణ్ తేజ్ (ఎఫ్ 3) రామ్ చరణ్ (రచ్చ) అల్లు అర్జున్ (బద్రీనాథ్) ఇలా మెగా హీరోలతో ఆడిపాడింది.. ఈ భామ. వీరు మాత్రమే కాకుండా టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ తమన్నా నటించింది. కాగా తమన్నా ఓవైపు సినిమాలు వెబ్ సిరీసుల్లో మరోవైపు ఐటెమ్ సాంగులకు కూడా ఓకే అంటోంది. దాదాపు ఆమె కెరీర్ ఎండింగ్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో దీపముండగానే ఇళ్ళు చక్కబెట్టుకోవాలనే రీతిలో వచ్చిన ప్రతి ఆఫర్ కు సై అంటోంది. అలాగే మరోవైపు ఈ భామకు ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. ఇటీవల కాలంలో గుళ్లు గోపురాలు శక్తి పీఠాలు అంటూ సందర్శనలు చేస్తోంది. తన తోటి హీరోయిన్లు.. సమంత



నయనతారలు ఈ దేవాలయాల సందర్శనలో మిల్కీ బ్యూటీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతవరకు పెళ్లి ఊసెత్తని తమన్నాషూటింగ్ విరామ సమయంలో ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటోంది. అంతేకాదు ఇటీవల హిమాలయ ప్రాంతాలను కూడా చుట్టివచ్చింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సౌందర్యలో ఎన్నటికీ తరగని నిధులు అవే



రాంచీ డైరీస్– రక్తాంచల్ వెబ్ సిరీస్ లతో పాపులరైన బ్యూటీ సౌందర్య శర్మ. దిల్లీ టు గల్లీ ఈ భామకు భారీ ఫాలోయింగ్ పెరిగింది అంటే ఆ రెండు సిరీస్ లు కారణం. నటిగా మరో లెవల్ చూపించిన ఈ బ్యూటీ నిజానికి యాక్టర్ కాబోయి డాక్టర్ అయిన తన మామ్ ఇచ్చిన స్ఫూర్తితో సినీరంగంలో అడుగుపెట్టింది. ఇక ఇటీవలి కాలంలో బాలీవుడ్ లో బిగ్ రేంజ్ చూపించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పంతం పట్టుదలతో ఎంత దూరం అయినా వెళ్లేందుకు సౌందర్య శర్మ వెనకాడదు. పోటీ ప్రపంచంలో తనని తాను ఆవిష్కరించుకునేందుకు వైవిధ్యమైన ప్లాన్ తో దూసుకెళుతోంది. అనుపమ్ ఖేర్ నిర్మించిన రాంచీ డైరీస్ తో తెరకు పరిచయమైన సౌందర్య శర్మ నటిగా తన పాత్రను పోషించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత రక్తాంచల్ రెండు భాగాల్లో నటించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com